విశాలాంధ్ర అనకాపల్లి

పేజి నెం. 6

సోమవారం 29, సెప్టెంబర్ 2025



బోనమెత్తిన ఉపమాక

వందలాదిగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలోని ఉపమాక గ్రామంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాభవానీ పీఠం ఆధ్వర్యంలో బోనాల జాతర కన్నుల పండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీక్షాపరులు, మహిళా భక్తులు తరలివచ్చారు. మహిళలు తమ శిరస్సుపై నైవేద్యాలతో నిండిన అమ్మవారి బోనాలను శిరస్సుపై ధరించి ఊరేగారు. ముగ్గురమ్మలకు ప్రతీకగా ఈ సారి మూడు ప్రధాన ఘటాలతో కలిసి బోనాల జాతర జరిగింది. డీ లక్ష్మి, టీ శాంతి, ఎం.గణేశ్వరి ప్రధాన ఘటాలను ధరించారు. ఉపమాక దుర్గా భవానీ పీఠం గుర భవానీలు దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన బోనాల సంబరం ఆద్యం తం భక్తులను పులకింపజేసింది. భవానీ దీక్షా పరులు చెప్పిన శరణుఘోష, నృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి. అనంతరం ఉపమాక కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. తదుపరి దు ర్గాభవానీ పీఠం వద్ద వందలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న శ్రీనివాస్

విశాలాంధ్ర-చీడికాడ: మండల కేంద్రంలోని దేవి ఉత్సవకమిటి ఆధ్వర్యంలో చావిడి వద్ద నెలకొల్పిన దుర్గాదేవి అమ్మవారిని మాజీజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత చదువు తో పాటు ఆధ్యాత్మకత వైపు మొగ్గుచుపాలన్నారు ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని అమ్మవారికి మనస్ఫూర్తిగా నమస్కరించి కోరమన్నారు.

జీఎస్టీ 2.0 పై బిజెపి ఆధ్వర్యంలో అవగాహన

విశాలాంధ్ర -నబ్బవరం: మండల కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి జీఎస్టీ 2.0 పై బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గొంప నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే రిలయన్స్ మాల్స్, కొన్ని షాప్స్ వద్దకు వెళ్లి అక్కడ వినియోగదారులతో మాట్లాడి జీఎస్టీ తగ్గుదల గురించి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా గొంప నర్సింగరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం ద్వారా జీఎస్టీ తగ్గి మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారని అన్నారు. అనంతరం వారందరూ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనం సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి స్వామి చక్రవర్తి, భూపతి అప్పారావు, రెడ్డి చిన్న రామ నాయుడు, ఆకాష్ కుమార్ సింగ్, సామ్రాట్ కుమార్, కుమార, సాలాపు శ్రీను, గోకాడ శివ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అమ్మవారు సేవలో మల్లవరం రవీంద్రరాజు

విశాలాంధ్ర- అచ్యుతాపురం: దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా గ్రామాలలో దుర్గాదేవి అమ్మవారి సారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మండలంలో మల్లవరం, నరేంద్రపురం గ్రామాలలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్రరాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాలకు మల్లవరం గ్రామానికి రూ. 5వేలు, నరేంద్ర పురం గ్రామానికి రూ. 2వేలు విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభనబాబు, చందగ శ్రీను, కశిరెడ్డి సూరిబాబు , బత్తిన అప్పలరాజు, ప్రగడ శ్రీను, భవానీ భక్తులు పాల్గొన్నారు .

బవులవాడ లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర -అనకాపల్లి: మండలంలో బవులవాడ గ్రామం త్రిమూర్తులు గుడి ప్రాంగణంలో శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల భారీ వాహనాల డ్రైవర్ల కు ఉచిత కంటి వైద్య శిబిరం చేపట్టారు. విశాఖ ఐ ఆసుపత్రి ట్రస్ట్, చోళ ఇన్సూరెన్స్, సైట్ సేవర్స్ ఇండియా సంస్థల పర్యవేక్షణలో వైద్యులు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం కళ్ళజోడు లు అందించారు. కత్తి సమస్యలు ఎక్కువగా ఉన్నవారిని గుర్తించి సంబంధిత ఆపరేషన్లు విశాఖ ఐ ఆసుపత్రి లో నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ పిఎస్ దివాకర్ మాట్లాడుతూ గాయత్రి సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు టీ సత్యనారాయణ, ఎస్ వెంకట అప్పారావు, గాడి బుజ్జి, వైద్యులు, రోగులు, స్థానికులు పాల్గొన్నారు.

వర్క్ ఫ్రం హోం కు.. దరఖాస్తులు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర -మునగపాక: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగవరం, మల్లవరం, కుంచు వానిపాలెం, అప్పికొండవాని పాలెం, గొల్ల పాలెం పంచాయతీల సమీక్షా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కూటమి ధర్మాన్ని పాటిస్తూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి సచివాలయంలో వర్క్ ఫ్రం హోం కు సంబంధించి దరఖాస్తులు సచివాలయంలో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్,పాలిపిని అప్పారావు,ఎందల రమణ బాబు,మద్దాల కృష్ణ,పాలిపిని అప్పారావు, పాలపిని అప్పలరాజు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వైసిపి అండ

వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర-యస్.రాయవరం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాదని వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం మండలం లోని తిమ్మాపురం గ్రామంలో పాయకరావు పేట నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జ్ కంబాల జోగులు అధ్యక్షతన ఎస్. రాయవరం మండలం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం ప్రజల్లో గుర్తుందని కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పార్టీ పాటుపడాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు పోరాడాలని అలాగే ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల కోసం తీసుకొచ్చిన డిజిటల్ బుక్ లో సమస్యలు నమోదు చేసుకోవచ్చన్నారు. అనంతరం డిజిటల్ క్యూఆర్ కోడ్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ పరిశీలకురాలు శోభ హైమావతి, వైసీపీ రాష్ట్ర రాజకీయాహారాల కమిటీ సభ్యులు కరణం ధర్మశ్రీ ,అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జిల్లా మత్స్యకార సొసైటీ చైర్మన్ మాతా గుర్నాథరావు ,వైసిపి సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, దత్తుడు బాబు, శీరం నరసింహమూర్తి, మధువర్మ, వెదుర్ల బంగారి, రాముురాజు, పోచిన నరేష్, గరగ శ్రీను, వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు అమ్మాజీ, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

15 రోజులకు చేరిన రాజయ్యపేట మత్స్యకారుల రిలే దీక్షలు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)మద్దతు

సిపిఐ జిల్లా సమితి సభ్యులు బాబ్జి

విశాలాంధ్ర-నక్కపల్లి : ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సభ్యులు బి బాబ్జి మాట్లాడుతూ బల్క్ డ్రగ్ రద్దు చేసే వరకూ పోరాటం తప్పదని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 15వ రోజుకు చేరిందని మత్స్యకారుల ఉపాధి, మనుగడను దెబ్బతీస్తే బల్క్ డ్రగ్ పార్కును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక హెటిరో కంపెనీ కాలుష్యం కారణంగా ఉపాధి కోల్పోయి, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు సముద్రతీరాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి మత్స్యకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని బల్క్ డ్రగ్ ఏర్పాటు చేసి తమ పొట్ట కొట్టొద్దన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మత్స్యకారుల పైన ఇటువంటి వైఖరి సరైనది కాదని ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే బల్క్ డ్రగ్ పార్క్ నిర్ణయాన్ని వెనక తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ఉద్యమానికి శ్రీకారం చుడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్, పీక్కి స్వామి, కాశి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర -అనకాపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా ఏఐటీ యూసీ కార్యాలయంలో ఆదివారం భగత్ సింగ్ చిత్ర పటానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ. 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం అయన ప్రాణం త్యాగం చేసిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా విప్లవ ఉద్యమం నడిపిన ధైర్యశాలి భగత్ సింగ్ సమసమాజం స్థాపన నా లక్ష్యం అని ప్రకటించిన మేధావి భగత్ సింగ్ నేటితరం అయన ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఉరి వేసే ముందు జైలు లో మరుగుదొడ్లు శుభ్ర పరిచే శోధా వండిన ఆహారం కావాలని కోరి తిన్న కార్మిక వర్గ పక్షపాతి భగత్ సింగ్ అన్నారు. నేటి పాలకుల అమలు చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మికులు పని గంటలు 13గంటలకు పెంచడం అంటే కార్పొరేట్స్ కు పాలకులు ఊడిగం చేస్తున్నట్లు భావించాలన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు పోరాటాలు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్యూమినియం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యదర్శి బుద్ధ భద్రారావు, కొండూరు వీరచారి, కె శ్రీను, గిరి, శ్యామ్ సుబ్రమణ్యం, పైడిరాజు, పోతురాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రశాంతి పాలిటెక్నిక్ లోఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-అచ్యుతాపురం: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనందకుమార్ సౌజన్యంతో సోమవారం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు, జిల్లా కార్యదర్శి కొరుప్రోలు చిన్నారావు, మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సేవా పఖ్వాడ 2025 లో భాగంగా ఉచిత వినికిడి మిషన్లు కొరకు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ వైద్యశిబిరంలో ఆధునిక పరికరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు . ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో మేరుగు కాసుబాబు ఉన్నారు .

పలు గ్రామాలలో భారీ అన్న సమారాధనలు

విశాలాంధ్ర -సబ్బవరం: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గుల్లేపల్లి,టెక్కలిపాలెం, అంతకాపల్లి గ్రామాల లో ఆదివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. గుల్లేపల్లి, టెక్కలిపాలెం గ్రామాలలో దేవి శరన్నవరాత్ర ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అధిపరాజు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గండి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమాలను ప్రారంభించారు. అలాగే అంతకాపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి రామనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటాన రాము,సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి,బోని నాయుడు,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్,సీనియర్ నాయకులు వనం అచ్చంనాయుడు,బట్టు పైడిరెడ్డి,విరోతి రామారావు,ఉప సర్పంచ్ గోలజన్ దుర్గాప్రసాద్, ఐడి బాబు,బట్టు సతీష్ ,పాతూరి రవి,చరణ్ రాజ్ , జతిన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ దాస్టికాన్ని కలంతో చీల్చిన అక్షర యోధుడు గుర్రం జాషువా

అంబేద్కర్ ట్రస్ట్ నిర్వాహకులు కందేల్లి

విశాలాంధ్ర -చోడవరం : సమాజ దాస్టికాన్ని కలంతో అక్షర యోధుడు గుర్రం జాషువా అంబేద్కర్ ట్రస్ట్ నిర్వాహకులు కందేల్లి వెంకట్రావు అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్లో ఆదివారం నిర్వహించిన గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవయుగ కవి చక్రవర్తి, విశ్వ నరుడు కవి కోకిల, పద్మభూషణ్, బిరుదులు పొందారున్నారు. దేవుడు మాస్టారు పద్యాలు పాడు జాషువా చరిత్రను చక్కగా వివరించారు. అంబేద్కర్ ట్రస్టింగ్ నిర్వహకులు వరప్రసాద్, జింజర్ అప్పారావు మాస్టారు, భాస్కరరావు, .శ్రీనివాసరావు, నాయకులు మోర్తా శ్రీనివాసరావు, కొత్తల ఈశ్వరరావు, రావాడ త్రినాథ్, మాచిలంగా తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం మున్సిపాలిటీ, రూరల్ మండలాలకు నూతన బిజెపి కన్వీనర్లు

విశాలాంధ్ర -నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ మరియు గ్రామీణ మండలాలకు భారతీయ జనతా పార్టీ నూతన కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సీపట్నం రూరల్ మండలం కన్వీనర్ గా నియమితులైన ధర్మసాగరం గ్రామానికి చెందిన నిద్దర శ్రీనివాస్ గతంలో మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ప్రధాన అనుచరుడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. తాజాగా బిజెపిలో చేరారు. అలాగే మరో మాజీ ఎమ్మెల్యే బోలెం ముత్యాలపాప ప్రధాన అనుచరుడుగా ఉన్న బోలెం అప్పన్న దొరను నర్సీపట్నం మున్సిపాలిటీ కన్వీనర్ గా నియమించారు.

అడ్డురోడ్డు లో దుర్గాదేవి సారె

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో తిమ్మాపురం గ్రామంలో దుర్గా దేవి సారె ఊరేగింపు నిర్వహించారు .గ్రామంలోని నూకంబిక ఆలయం వద్ద ఉన్న దుర్గా దేవి కి మహిళా భక్తులు అడ్డురోడ్డు లో పలు వీధుల్లో సారె ను ఊరేగింపు చేసి అమ్మవారికి సమర్పించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లి నవదుర్గమాత సన్నిధిలో బొడ్డేడ

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పెదరామాలయంలో కొలువైన నవదుర్గామాతలను వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త,అరుకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్నారు. బొడ్డేడ ప్రసాద్ కు కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సత్కరించారు. పెద్ద రామాలయంలో కొలువుదీరిన నవదుర్గామాత విగ్రహాలను జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు,మణి దంపతులు,షేక్ తజిన్లు విరాళంగా అందజేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సన్నిధిలో భజనలు,కీర్తనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి.భవానీలకు పెతకంశెట్టి రామజోగినాయుడు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు,కూటమి నాయకులు కొయిలాడ దశావతారం,మళ్ల రాజేష్,వైసీపీ గ్రామశాఖ అధ్యక్షుడు మళ్ల కన్నుంనాయుడు పాల్గొన్నారు.

ఐదు రోజుల్లో కాజ్‌వేలు పునరుద్ధరిస్తాం ...

ఆర్&బి ఈఈ సాంబశివరావు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వానలు వరదలకు విజయరామరాజు పేట కొట్టుకు పోయిన కాజ్ వే పనులు ఐదు రోజుల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆర్ అండ్ బి ఈ సాంబశివరావు మీడియాకు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ. 17 లక్షలతో యుద్ధ ప్రాతిపదికన టెండర్లు ఖరారు చేసి తక్షణమే పనులు ప్రారంభించామని, ఐదు రోజుల్లో వినియోగంలోకి రావచ్చునని తెలియజేశారు. వడ్డాది కాజ్ వే మరమ్మత్తులకు రూ. 7 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం వడ్డాది - నర్సీపట్నం రోడ్డులో వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బం దులు లేవన్నారు. విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై కాజ్ వే ను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయగలమని స్పష్టం చేశారు.

మండల వైసిపి అధ్యక్షుడిగా మధువర్మ

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుర్రాజుపేట మాజీ సర్పంచ్ సాగి మధువర్మ నియమితులయ్యారు .ఆదివారం పార్టీ అధిష్టానం మండల కమిటీని ప్రకటించగా మండల పార్టీ అధ్యక్షుడుగా మధువర్మ, ఉపాధ్యక్షుడిగా వెదుర్ల బంగారి తదితర కార్యవర్గాన్ని ప్రకటించడంతో నూతన కార్యవర్గాన్ని అభినందించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న చొక్కాకుల

విశాలాంధ్ర -నబ్బవరం: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చారు. ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు లక్ష్మి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద జ్యోతి దంపతులు, ఉప సర్పంచ్ గొర్లె అప్పారావు, గొంప రమణ, రావాడ శ్రీరామ్ మూర్తి, గొంప రమణ, గొంప అప్పల నాయుడు, గొర్స రవి, గొర్స ఉదయ భాస్కర్, సిహెచ్. గౌరీ శంకర్, భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో దేవిపురం అమ్మవారు



విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని దేవిపురంలో శ్రీ సహస్రసాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మహాలక్ష్మి రూపంలో దేవిపురం అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గణపతి సహిత శ్రీ రాజశ్యామలా హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం పాటలు, నృత్యాలు, భజనలు, కోలాటం లతో పల్లకి సేవ లో అమ్మవారి ఉత్సవం మూర్తులను, గురు పాదుకలను ఊరేగింపుగా తీసుకుని మాడ వీధులలో విహారయాత్ర జరిపారు. గురుమాత అందరినీ ఆశీర్వదించి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. సోమవారం సప్తమి మూలా నక్షత్రం అవడం వలన వచ్చిన విద్యార్థులచేత ఉచితం గా సామూహిక వాగ్దేవి హోమం జరిపిస్తున్నామని తగినన్ని హోమ గుండాలు ఏర్పాటవుతున్నాయని గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ గారు తెలియజేశారు. అలాగే చదువులలో చేరిన రజస్వల కాని బాలికలకు పసుపు పారాణి రాసి బాలా త్రిపుర సుందరీలుగా భావిస్తూ షోడశోపచార బాలా పూజలు జరుగుతాయి. (బాలికలకు మాత్రమే) ప్రాంతీయ భక్తులు వచ్చి ఈ పవిత్ర కార్యాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గురుమాత తెలియ జేశారు. ఈ పూజ ఏర్పాట్లను దేవపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ పర్యవేక్షించారు.

ఉచిత విద్య, వైద్యం, ఉపాధి హక్కుగా ప్రభుత్వం అందించాలి : పీడీఎస్ఓ

భగత్‌సింగ్ స్ఫూర్తితోనే పోరాటం చేద్దాం...

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : పి.డి.ఎస్. ఓ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రాజాం గ్రామంలోని పాల సెంటర్ వద్ద భగత్ సింగ్ 118 వ జయంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ యువ నాయకులు వడ్డాది నాయుడు అధ్యక్షత వహించగా పిడిఎస్ఓ అధ్యక్షులు ఎస్. భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల అతి చిన్న వయసులో మరణించిన భగత్ సింగ్ ను నేటి విద్యార్థి, యువతరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కేవలం 20 ఏళ్ల వయసులోనే అంటరానితనం, మత సమస్య, సామాజిక అసమానతల మీద ఆయన వ్యాసాలు రచించారని ప్రభుత్వం 50000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 16,347 పోస్టులు మాత్రమే తీసి, టీచర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్ పేరుతో రాజకీయంగా ఉపయోగించుకున్నారని కానీ నేటికీ 12 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు రాష్ట్రంలో నడుస్తున్నాయని ఆంధ్ర యూనివర్సిటీ స్థాపించి వందేళ్లు గడిచిన ఇటీవల యూనివర్సిటీ డిస్పెన్సరీలో ఆక్సిజన్ సిలిండర్ లేక బీఈడీ రెండవ సంవత్సరం చదువుతున్న మణికంత అనే విద్యార్థి మరణిం చాడంటే విశ్వవిద్యాల యాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, విద్యను పేదవారికి అందని ద్రాక్షల మారుస్తూ విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ యువత రాష్ట్రంలో దేశంలో రోజురోజుకీ పెరిగిపోతుందని, కానీ ప్రభుత్వాలు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించకపోగా పైపెచ్చు స్వదేశీ, విదేశీ ప్రైవేటు కంపెనీలకు మూడు పంటలు పండే భూముల్ని అప్పజెప్పి రైతులను రోడ్లపాలు చేసి ఆ కంపెనీల్లో కేవలం 10, 15000 మాత్రమే ఇచ్చి మన దేశ యువత శ్రమను దోచుకొని కంపెనీలకు లాభాలను చేకూరుస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలైన విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వేలు, ఎల్ఐసి షిప్ యార్డు తదితర కంపెనీలను మూసివేసి ప్రైవేటు కంపెనీలకు ఊడిగం చేస్తున్నారన్నారు. కాబట్టి విద్యార్థి, యువతరం భగత్ సింగ్ స్ఫూర్తితో అందరికీ విద్య, వైద్యం, ఉపాధి ఒక హక్కుగా ప్రభుత్వం అందించాలనే డిమాండ్ తో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మరిస శివ, రొంగల అప్పారావు, కోన.మోహన్ గ్రామ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.